ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -306 పేజీలు - 08 వెల - 04/-

శనివారం 20 సెప్టెంబర్ 2025

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం....

**మెడికల్ కాలేజీలపై పీపీపీ నిర్ణయాన్ని సమర్థించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**



**భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది**

**డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి**

**నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా**

**నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన**

**అమరావతి, సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**

నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగతాది 2లో...

# ప్లాస్టిక్ రహిత ఏపీ లక్ష్యం...

**త్వరలో పటిష్ట కార్యాచరణ: పవన్ కల్యాణ్**


**ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక కార్యాచరణ**

**రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయి ప్రణాళిక వెల్లడి**

**రాజకీయ నాయకుల నుంచే మార్పు మొదలవ్వాలని పిలుపు**

**అమరావతి, సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం త్వరలోనే ఒక పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తీసుకురానున్నట్లు ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో ప్లాస్టిక్ వినియోగంపై ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ప్లాస్టిక్ మన జీవితాల్లో భాగమైపోయిందని, దీనికి ప్రత్యామ్నాయాలపైమిగతాది 2లో...





# మద్యం కుంభకోణంలో కూపీ లాగుతున్న ఇడి

**షెల్ కంపెనీల వివరాలు రాబుడుతున్న అధికారులు**

**అమరావతి, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. ఢిల్లీలో గత పది రోజులుగా ఈడీ, ఆదాయ పన్ను శాఖ అధికారుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. మిగతాది 2లో...

# ఇదేం రాక్షసత్వం..?

**మా వాళ్లను ఎందుకు అడ్డుకుంటున్నారు?: జగన్**

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ ఆందోళనలు**

**నిరసనకారులపై లాఠీఛార్జ్, అరెస్టులను ఖండించిన జగన్**

**ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఘాటు విమర్శలు**

**ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకునేదాకా పోరాటం ఆగదని హెచ్చరిక**

**ఆందోళనల్లో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, విద్యార్థులకు అభినందనలు**

**అమరావతి, సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన ఆందోళనలను అణచివేస్తున్నారని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ పార్టీ నాయకులు, విద్యార్థులపై లాఠీఛార్జులు, అరెస్టులు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

మిగతాది 2లో...





# టీడీపీలో చేరిన ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు

**చేరినవారిలో మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి**

**టీడీపీ తీర్థం పుచ్చుకున్న కర్రి పద్మశ్రీ**

**హాజరైన టీడీపీ అధ్యక్షుడు పల్లా, ముఖ్య నేతలు**

**అమరావతి, సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**

జగన్ నాయకత్వంలోని వైసీపీకి భారీ షాక్ తగిలింది. తాజాగా, ముగ్గురు శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) టీడీపీలో చేరారు. ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. మిగతా 2లో...


# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

**టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ**

**వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానమని వెల్లడి**

**అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం : మంత్రి అశ్విని వైష్ణవ్**

**గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవమని వ్యాఖ్య**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**


దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు. గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో

# చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

**: కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి**

**కేటీఆర్ లోకేశ్‌ను ఎందుకు కలిశారో చెప్పాలని నిలదీత**

**చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్న**




2లో.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ..

**ఆరుగురికి మళ్లీ నోటీసులు**

**పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ విచారణ ప్రారంభం**

**బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు**

**ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా నోటీసుల జారీ**

**మరింత సమాచారం అందించాలని ఇరు పక్షాలను కోరిన స్పీకర్**

**ఎమ్మెల్యేల సమాధానాలకు ఇప్పటికే బీఆర్ఎస్ కౌంటర్ దాఖలు**



2లో.

# రెండు రోజుల ముందుగానే దసరా సెలవులు..

**ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు**

**ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం**

**రెండు రోజుల ముందుగానే ప్రారంభం కానున్న సెలవులు**

**ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ప్రకటన**



2లో.

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

(మొదటి పేజీ తరువాయి)

సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ-ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయికి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 903 కోట్ల

రూపాయలు ఖర్చు చేస్తే, కపఃు ఆ ప్రాజెక్ట్ ను నిలిపి వేసింది... ఏ పని చేసినా ఈ ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేస్తాము... కరువు జిల్లా గా ఉన్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు 1996 వ సంవత్సరం లో పునాది వేశాను.. 4306 కోట్ల ఖర్చు చేసాము,మరొక 2059 కోట్లు- ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేది... కానీ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం హడావుడి గా ప్రారంభించింది.. ప్రకాశం పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వచ్చే ఏడాది జులై వరకు పూర్తి చేస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు-నగరికి; మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించాం. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించాం. హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.13 వేల కోట్లు- ఖర్చు చేశాం. దీని ద్వారా 40 టీ-ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో -టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ప్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ- సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు- ఫైన్ వేసి, రూ.25 కోట్లు- కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు- జరిమానా కట్టింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మద్యం కుంభకోణంలో కూపీ లాగుతున్న ఇడి

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ మద్యం కుంభకోణంలో సిట్ అధికారులు మూడు ఛార్జిషీట్‌లు దాఖలు చేసిన అంశంపై ఆరా తీశారు. కాగా, నాలుగు రోజులు క్రితం ఊఉ అధికారులు విజయవాడ వచ్చి సిట్ అధిపతి రాజశేఖర్ బాబుతో చర్చలు జరిపారు. మూడు ఛార్జిషీట్లు-, షెల్ కంపెనీల వివరాలు, సీజ్ చేసిన స్థిర, చరాస్తుల వివరాలను ఊఉ అధికారులు సేకరించారు. ఆ తర్వాత గురువారం నాడు ఏక కాలంలో హైదరాబాద్, చెన్నై, ఢిల్లీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, సువర్ణ దుర్గ బాటిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై దాడులు చేశారు. అలాగే సికింద్రాబాద్ లోని రావు సాహెబ్ బూరుగు మహదేవ్ జ్యువెల్లరీస్ సహా మరో కంపెనీలో ఈడీ అధికారులు శుక్రవారం ఉదయం సోదాలు చేపట్టారు. అంతేకాకుండా, చెన్నైలోని ఙూ మోహన్ లాల్ జ్యువెల్లరీస్ ప్రైవేట్ లిమిటె-డ్, ది ఇండియా ఫ్రూట్స్ ప్రైవేట్ లిమి-టె-డ్‌పైనా దాడులు చేశారు. అయితే, ఈ దాడుల్లో హైదరాబాద్ లోని మహదేవ్ జ్యువెల్లరీస్, చెన్నైలోని బంగారం షాపుల్లో కీలక డేటాను ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే కొంతమందికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. బ్లాక్ మనీని వైట్‌గా మార్చేందుకు బిల్లులు జారీ చేసి చెల్లింపులు జరిపినట్లు- గుర్తించిన ఈడీ అధికారులు.. దానికి సంబంధించిన కీలక డేటాను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రూ.175కోట్ల విలువైన బంగారు నాణేలు ఎవరి కోసం కొనుగోలు చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. స్వాధీనం చేసుకున్న డేటా, బ్యాంక్ లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. పూర్తి నివేదికను ఢిల్లీలో ఉన్న ఉన్నతాధికారులకు పంపించేందుకు కసరత్తు చేస్తున్నారు ఈడీ అధికారులు. నివేదికను పూర్తిస్థాయిలో రూపొందించి పంపే సమయంలో సిట్ ను ఈడీ అధికారులను సంప్రదిస్తున్నారు. మద్యం కుంభకోణంలో కొన్ని లావాదేవీలపై ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ దృష్టి సారించింది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో ఊఉ అధికారులు నివేదికను రూపొందించే పనిలో పడ్డారు. అయితే, ఈడీ దాడులు ప్రారంభం కావడంతో నిన్నంతా తాడేపల్లి ప్యాలెస్‌లో ఆందోళన నెలకొన్నట్లు- తెలుస్తోంది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో బెంగళూరుకు వైసీపీ అధినేత జగన్ వెళ్లారని తెలుస్తోంది.

# రెండు రోజుల ముందుగానే దసరా సెలవులు..

**అమరావతి, సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**

ఏపీలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది దసరా సెలవుల తేదీలలో మార్పు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే రెండు రోజుల ముందే, అంటే ఈ నెల 22 నుంచే సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ విషయాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. "పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాం" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వాస్తవానికి, విద్యాశాఖ ముందుగా జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉన్నాయి. అయితే, తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అదనంగా రెండు రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబర్ 3న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

## : కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యమంత్రి హోదాలోనే కలిశానని, ఆ సమావేశంలో ఎలాంటి దాపరికం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను ఎందుకు కలవాల్సి వచ్చిందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని, ఆ సమయంలో కేటీఆర్ వారిని అణచివేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "లోకేశ్ తమ సోదరుడి వంటి వారని చెప్పే కేటీఆర్, చంద్రబాబు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం స్పందించలేదు. పైగా నిరసన తెలిపిన వారిపై చర్యలు తీసుకున్నారు" అని ఆయన విమర్శించారు.

తనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగానే తాను కేటీఆర్, లోకేశ్ భేటీ విషయాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. "నన్ను, చంద్రబాబును ఒకటేనని ప్రచారం చేస్తున్నారు. అందుకే కేటీఆర్, లోకేశ్ ఎందుకు కలిశారో చెప్పాలని అడిగాను" అని ఆయన వివరించారు. తన వ్యాఖ్యలకు నారా లోకేశ్‌తో ఎలాంటి సంబంధం లేదని, లోకేశ్‌ను చీకట్లో ఎందుకు కలిశారో కేటీఆరే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. -టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు- రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు.

# ఇదేం రాక్షసత్వం..?

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు గారూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరఫున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైసీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్ లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు? ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా?

మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం?

మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణకోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితోపాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసనమండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉద్ధృతంగా కొనసాగుతాయి" అంటూ జగన్ హెచ్చరించారు.

# టీడీపీలో చేరిన ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు

(మొదటి పేజీ తరువాయి)

అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వారికి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఎమ్మెల్సీలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చేరికతో శాసనమండలిలో అధికార పార్టీ బలం మరింత పెరిగినట్లయింది.

ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు సునీల్, విజయశ్రీ, పులివర్తి నానితో పాటు ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనురాధ, చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బీటీ నాయుడు, రామ్‌గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. వీరితో పాటు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగా, ఈ ముగ్గురు ఎమ్మెల్సీలలో బల్లి కల్యాణ్ చక్రవర్తి పదవీకాలం 2027 వరకు ఉండగా... మర్రి రాజశేఖర్, పద్మశ్రీ పదవీకాలం 2029 వరకు ఉంది. ఇంతకుముందే వైసీపీ నుంచి జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరడం తెలిసిందే.

# ప్లాస్టిక్ రహిత ఏపీ లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి వందల ఏళ్లు పడుతోందని, మైక్రో, నానో రూపాల్లో ఇది పశువుల కడుపులోకి, చివరికి పసికందుల రక్తంలోకి కూడా చేరుతోందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, రాబోయే రెండు, మూడు నెలల్లో ఒక సమగ్ర కార్యాచరణతో ముందుకొస్తామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్‌పై పోరాటం రాజకీయ నాయకుల నుంచే మొదలుకావాలని పవన్ అభిప్రాయపడ్డారు. చిన్న కార్యక్రమాలకు కూడా విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సంస్కృతి పెరిగిపోయిందని, దీనికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం విజయవంతంగా అమలవుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ ఉద్యమంలో పౌరులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చి, గాజు సీసాల్లో నీటిని అందిస్తున్నట్లు ఉదహరించారు. 'నిర్మల్ గ్రామ పురస్కారం' తరహాలో ప్లాస్టిక్ రహితంగా మారే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. అలాగే, బయోడీగ్రేడబుల్ ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించడంతో పాటు, సర్క్యులర్ ఎకానమీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను, పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చిస్తామని పవన్ కల్యాణ్ సభకు తెలిపారు.

# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు. అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళు, ఇ-ధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు.

దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ..

**సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి :**తెలంగాణలో తీవ్ర రాజకీయ చర్చకు దారితీసిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారణ ప్రక్రియను ప్రారంభించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ దృష్టి సారించారు. ఈ విచారణలో భాగంగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలతో పాటు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా ఆయన తాజా నోటీసులు జారీ చేశారు. పార్టీ మార్పునకు సంబంధించి మరిన్ని వివరాలను సమర్పించాలని ఈ నోటీసుల్లో కోరారు. స్పీకర్ నుంచి నోటీసులు అందుకున్న వారిలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉన్నారు. గతంలో స్పీకర్ పంపిన నోటీసులకు ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ సమాధానాలను సమర్పించారు. అయితే, ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాలపై బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ గత సోమవారం అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డికి రిజాయిండర్లు (వివరణకు ప్రతి వివరణ) అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు చట్టం నుంచి తప్పించుకోలేరని, ప్రజల దృష్టిలో వారు దొంగలుగా మిగిలిపోయారని వారు వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో మూటలతో దొరికి తప్పించుకున్నారు, మేము తప్పించుకోలేమా అని వీరు అనుకుంటున్నారు. ఇక్కడ తప్పించుకున్నా న్యాయస్థానం ముందు తప్పించుకోలేరు. వీరి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా ప్రజలే తీర్పు చెబుతారు" అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. స్పీకర్ తాజా నోటీసులతో ఈ వ్యవహారం మరోసారి రాజకీయంగా వేడెక్కింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 20 సెప్టెంబర్ 2025

# మహానందీశ్వర స్వామి దేవస్థానం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న అభిరుచి మధు.

**సేవా పక్షోత్సవంలో భాగంగా శుభ్రతా కార్యక్రమం.**

**జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అధ్యక్షన.. 1వ పట్టణ అధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో.**









**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 19:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మూడో రోజు నంద్యాల పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు అధ్యక్షన, 1వ పట్టణ అధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని కోటవీధిలో ఉన్న బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానం(మహానందిశ్వర స్వామి) గుడిలో మరియు గుడి పరిసర ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, శుభ్రత చైతన్యం పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆలయం లోపలి ప్రాంగణం మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను తొలగించి, దేవస్థాన పరిసరాలను శుభ్రంగా మార్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీ ఎస్టీ గురించి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 సంస్కరణలు భారతదేశాన్ని నూతన అభివృద్ధి దశలోకి తీసుకువెళ్తాయని, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు విస్తృతంగా మేలు చేస్తాయని అన్నారు. గ్రామ స్థాయి వరకు ప్రతి కుటుంబానికీ ఈ లబ్ధి చేరాలని సూచించారు. జీఎస్టీ 2.0 నిర్ణయానికి మద్దతు తెలిపిన మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా తెలిపారు. రాష్ట్ర ఆదాయం తగ్గుతున్నా ప్రజా ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం



నిలబడిందని ఆయన అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అభిరుచి మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధుతో పాటు నాయకులు కశెట్టి చంద్రశేఖర్, పసువుల సాయి, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు అన్నప్రసాద వితరణ అభినందనీయం.

**నంద్యాలలో ఘనంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:** ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు అన్న ప్రసాద వితరణ ఎంతో పుణ్యమని, ధాత యం. వి. రమణారెడ్డి అభినందనీయులని నూనెపల్లె కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు సగినాల తిమ్మయ్య, నంద్యాల జిల్లా యాదవ మహాసభ నాయకులు గోపాల్ యాదవ్, లయన్స్ క్లబ్ అన్న ప్రసాద వితరణ పర్యవేక్షకులు పెసల శ్రీకాంత్ లు అన్నారు. శుక్రవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ధాత యం. వి. రమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేద రోగులకు అన్నప్రసాధ వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు మాట్లాడుతూ బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎంతో మందికి ప్రేరణ అన్నారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, ఆయన పుట్టినరోజు వేడుకలు అభాగ్యుల మధ్య సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం, పేద రోగులకు అన్న ప్రసాద వితరణ చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు సంజీవరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, బోధనం నంద కుమార్ యాదవ్, చాబోలు లింగమయ్య, శ్రీనివాసరెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించారు.

# ప్రక్షాళన దిశగా జకాతి కాలువ కాలుష్యం

**కాలనీలలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ సెప్టెంబర్ 19:** మండల కేంద్రంలోని ప్రధాన డ్రైనేజీ సమస్య అయినటువంటి జకాతి కాలువ కాలుష్యంపై ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నట్లు శిరివెళ్ళ మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. జకాతి కాలువలో సంవత్సరాల తరబడి పేరుకుపోయిన కాలుష్యాన్ని తొలగిస్తూ మరోవైపు సర్పంచ్ లక్కాకుల చంద్ర ఆధ్వర్యంలో పలు వార్డులలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఈవో అశ్విని కుమార్ తెలిపారు. ఖర్జూరపేట అప్పలాపురం కాలనీ ఎంఎండి ఇస్మాయిల్ మర్కస్ మసీదు పులుకుపేట రంపం మిషన్ ఎస్సీ కాలనీ తదితర ఏరియాలలో డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్త చెదారం అడ్డంకులను తొలగిస్తూ మురికి నీటి నిలువలను నిర్మూలిస్తున్నామని అన్నారు. జకాతి కాలువ మరియు కాలువకు ఇరువైపులా సుమారు నాలుగు నుంచి ఐదు అడుగుల విస్తీర్ణంలో కాలువ వెంట ఉన్న చెత్తాచెదారం ముళ్ళకంప వంటి వాటిని తొలగించారు. జెసిబి యంత్రం వెళ్లలేని చోట పదిమంది పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నివాస ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో ఆటంకం లేకుంటే మురికి నీటి నిలువ ఉండదని దుర్వాసన లేకుండా దోమలు ఉత్పత్తి జరగకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. నిర్దేశించిన పనులను పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్నారా లేదా అని పరిశీలించడమే కాకుండా పనులను ఆదేశిస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శు భ్రతకు ప్రతి కుటుంబం కట్టుబడి ఉండాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులకు గురి కాకుండా ప్రభల కుండా ఉండేందుకు గ్రామ ప్రజలు సురక్షితమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకుంటూ దోమతెరలు వాడుతూ ఆరోగ్య మేలుకువలు పాటించాలని ఈవో అశ్విని కుమార్ సూచించారు.

## ఏపీఏఓఎస్ నంద్యాల యూనిట్ అధ్యక్షులు బందారి అంజనేయులు కన్నుమూత.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 19:** ఏపీఏఓఎస్ నంద్యాల యూనిట్ అధ్యక్షులు, ఆడా (రిటైర్డ్) బందారి అంజనేయులు ఈ రోజు ఉదయం కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో నంద్యాల జిల్లా ఉద్యోగ వర్గాలు, స్నేహితులు, సహచరులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ %-%“బందారి అంజనేయులు గారు ఉద్యోగ జీవితంలో ఎల్లప్పుడూ క్రమశిక్షణతో, నిజాయితీతో పనిచేసినవారు. సంఘానికి మార్గదర్శకత్వం వహిస్తూ, సహచరులకు అండగా నిలిచారు. నంద్యాల జిల్లా ఉద్యోగ వర్గాలకు ఆయన మరణం అపార నష్టం. కుటుంబ సభ్యులు ఈ దుఃఖాన్ని తట్టుకోగల ధైర్యం దేవుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను” అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఉద్యోగ సంఘం తరపున సంతాపం ప్రకటించారు.

## భగవంతుని కథాశ్రవణము దుఃఖరహితులను చేస్తుందిలి

**డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు**

**తొగడ్చేడులో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతున్న తితిదే ధార్మిక కార్యక్రమాలు.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 19:** భగవంతుని కథాశ్రవణము మానవులను దుఃఖరహితులను చేసి, ఉత్తమ గతులను ప్రాప్తింప చేస్తుందని, అందుకే మనకు ఇన్ని పురాణాలు, ఇతిహాసాలు, వేదాలు, ఉపనిషత్తులు వచ్చాయని, ప్రతి మనిషి ఇవి చదవడం వల్ల వినడం వల్ల ఉత్తమ మార్గాన్ని అలవర్చుకుంటారని ప్రముఖ సంస్కృత పండితులు, వ్యాఖ్యాత, ధర్మ ప్రచారకులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తొగడ్చేడు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా వారు భాగవతంపై ప్రవచించారు. భాగవతంలోని అనేక ఘట్టాలను భక్తులకు కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ చాకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, భజన గురువు వై. పి. బాలనాగిరెడ్డి, యారాశి రవీంద్రారెడ్డి, కాశిరెడ్డి రామాంజనేయ రెడ్డి, అర్చకులు అనంతరామయ్య, బాలసుబ్బారెడ్డి భజన బృందం, సి. తులసమ్మ, సి. విజయమ్మ, మంగలి లక్ష్మీదేవి, కె విజయమ్మ, ఇ. దేవమ్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 2వ రోజుకు చేరిన నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె.

**-ఓటీపి విధానాన్ని రద్దు చేయాలి. -నేటి నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మె.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:** నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె (పెన్ డౌన్) గురువారం ప్రారంభమైంది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు ఫరూక్, రమేష్ లు మాట్లాడుతూ నేటి నుండి వరసగా మూడు రోజులు తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడీఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కూడా స్టాంప్ వెండర్లు సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, భాష, ఆది నారాయణ రెడ్డి, హుసేన్, హబీబ్, నాగలక్ష్మి దేవి, సత్యం, అస్లాం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## 95 టన్నుల యూరియా పంపిణీ .



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 19:** మహానంది మండలం లోని రైతులకు దాదాపు 95 టన్నుల యూరియా శుక్రవారం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు మహానంది మండలానికి 4 గ్రామాలకు సంబంధించి 95 టన్నుల యూరియాను బొల్లవరం, తమడ పల్లె, బుక్కాపురం, తిమ్మాపురం తదితర గ్రామాల రైతులకు టోకెన్లు (స్లాట్ బుకింగ్) విధానంలో గురువారం అందజేసి దాని ప్రకారం శుక్రవారం ఉదయం నుండి యూరియా సాయంత్రం వరకు పంపిణీ చేశారు .యూరియా పంపిణీ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ కార్యక్రమం చేపట్టగా పోలీసులు పంపిణీ సమయంలో రైతుల మధ్య ఎలాంటి విభేదాలు తలెత్తకుండా, పక్కదారి పట్టకుండా, ఎలాంటి ఆరోపణలు వెల్లువెత్తకుండా, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ సంయుక్తంగా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పంపిణీ, భద్రత, నిఘా ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా పంపిణీ పూర్తయినట్లు తెలుస్తుంది.

# ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి.

**శాంతియుత ప్రపంచాన్ని స్థాపించడంలో ప్రతి ఒక్కరి కృషి అవసరం.**

**సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**సెప్టెంబర్ 21 న ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా.**



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 19**: ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21ని ప్రపంచ శాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. సర్వత్రా శాంతియుత భావాలను బలోపేతం చేయడానికి గాను ప్రపంచ శాంతి దినోత్సవం జరుపుతున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ప్రపంచంలోని అన్ని దేశాలు శాంతికి కట్టుబడి ఉండాలని ప్రపంచ శాంతికోసం అంతర్జాతీయ స్థాయిలో అనేక సమావేసాలు జరుపుతారు. వ్యక్తులు, సంస్థలు, దేశాలు ప్రపంచశాంతికోసం తమవంతు ప్రయత్నాలు, ఆచరణీయ కార్యక్రమాలు చేపట్టడానికి ఉద్దేశించిన రోజు అంతర్జాతీయ శాంతి దినోత్సవం అని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. "సంపూర్ణ ప్రపంచ శాంతి వర్ధిల్లాలి" అనే నినాదంతో ఐక్యరాజ్యసమితి పిలిపు మేరకు సంపూర్ణ ప్రపంచ శాంతి కొరకు ప్రతి ఒక్కరిలో శాంతియుత భావాలను బలోపేతం చేయడానికి గాను ప్రపంచ లోని ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.అంతర్జాతీయ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించడం,దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడం, అంతర్జాతీయ బాధ్యతలను అన్ని దేశాలు గౌరవించేటట్లు చేయడం,సాంఘిక అభివృద్ధి సాధించి మానవ జీవితాలను సుఖమయం చేయడం వంటి ఆశయాలతో ఐ.రా.స పని చేస్తుందని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.అలాగే మానవ హక్కుల సాధన, పేదరికం, వ్యాధుల నిర్మూలన, సామాజిక సాధికారిక వంటి అంశాల్లో కృషి చేస్తుంది. ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# అర్హతలు కలిగిన వీఆర్ఏలకు

## ప్రమోషన్లు కల్పించాలి, పే స్కేలు అమలు చేయాలి.




**ఆంధ్ర ప్రగతి ప్యాపిలి సెప్టెంబర్ 19:**దఅర్హతలు కలిగిన వీఆర్ఏ లకు వీఆర్వో,అటెండర్,నైట్ వాచ్మెన్,రికార్డు అసిస్టెంట్,డ్రైవరు తదితర ఖాళీ పోస్టులలో ప్రమోషన్లు కల్పించాలని,పే స్కేలు అమలు చేయాలని,నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,ప్యాపిలి మండల అధ్యక్ష,కార్యదర్శులు పి.రామాంజనేయులు,ఎస్.ఏ.చిన్న రెహమాన్,గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు టి.ఓబులేసు,టి.రామానాయుడు డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ యూనియన్ అధ్యక్షులు ఓబులేష్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ భారతి కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.అనంతరం టి .శివరాం,చిన్న రహిమాన్ వారు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిబంధనలకు విరుద్ధంగా అదనపు పని భారం మోపుతున్నదని బలవంతంగా నైట్ డ్యూటీలు చేయిస్తున్నారని,రీ సర్వేల పేరిట వీఆర్ఏల శ్రమను దోచుకుంటూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం టిఏ,డిఏ లు కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వీఆర్ఏల విధి విధానాలకు తిలోదకాలు ఇచ్చి అదనపు పని భారం మోపడం చట్ట విరుద్ధమని కనుక వెంటనే అదనపు పని భారం నుండి వీఆర్ఏలకు విముక్తి కల్పించాలని వారు అన్నారు.దాదాపు 9 సంవత్సరాల నుండి జీతాలు పెరగక వీఆర్ఏలు అవస్థలు పడుతున్నారని ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న విధంగా పే స్కేల్ వేతనాలు చెల్లించాలని అధికారంలోకి వస్తే వేతనాలు పెంచి వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి హామీని నిలబెట్టుకోవాలని వీఆర్ఏలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ యూనియన్ నాయకులు నబిరసూల్,మల్లికార్జున, కంబగిరి స్వామి,మద్దయ్య,మహేంద్ర,రామగోవిందు,హసన్, ఇలియాజ్, జాఫర్, సుంకమ్మ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

# పౌష్టికాహారంతోనే మహిళా ఆరోగ్యం.



**ఆంధ్ర ప్రగతి మహానంది,సెప్టెంబర్ 19:** మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జగదీష్ చంద్రా రెడ్డి, డాక్టర్ వెంకటరెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ –సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ..మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందన్నారు.కుటుంబంలో మహిళ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో అందరికీ తెలిసిందేనని, ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.అనంతరం మహిళలకు బిపి, షుగర్, క్యాన్సర్, టిబి పరీక్షలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, కిశోర బాలికలకు హెచ్బి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో పోషణ్ మా అభియాన్ క్రింద ఆకుకూరలు, కూరగాయలను, అంగన్వాడి కేంద్రంలో దొరికే పౌష్టిక ఆహారాలను ప్రదర్శనగా ఉంచి వాటి వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. అనంతరం వైద్యాధికారులు, నాయకుల చేతుల మీదుగా బాలింతలు, గర్భిణీలకు పోషకాహార కిట్స్ ను అందజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ..గర్భిణీలు, పాలిచ్చే తల్లులు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి. కృష్ణమోహన్ రెడ్డి, ఎం పి హెచ్ ఈ ఓ హుస్సేన్ రెడ్డి, సిహెచ్ఓ నాగమల్లేశ్వరి, టీడీపీ నేతలు గోపవరం సొసైటీ చైర్మన్, గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాటసాని రాంభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నల్లబోలు గోపాల్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 19:** శుక్రవారం నాడు వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారితో మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 19వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళా నాయకురాలు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాటసాని రాంభూపాల్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 19:**
కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.

# శిరివెళ్ల ,ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.

## ఫిర్యాదిదారులు వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసే వాతావరణం కల్పించాలి.

## శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ. - జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్.

**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల సెప్టెంబర్ 19:**
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని శిరివెళ్ల, ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ కు వచ్చిన బాధితులతో మాట్లాడి పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టేషన్ అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుదారులు నిర్భయంగా వారి సమస్యలను తెలియజేసే వాతావరణం కల్పించాలి. వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఓపికతో వారి సమస్యలు విని చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా విచారించి పరిష్కరించాలని, పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు మహిళలు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేక ప్రణాళికతో ఎలాంటి పక్షపాతం లేకుండా నేర నియంత్రణ నిక్కచ్చిగా అమలుచేయడం జరుగుతుందన్నారు.ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో నేషనల్ హైవేస్ రోడ్స్ ఉన్న కారణంగా ప్రతి ఒక్కరు



రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలన్నారు.సైబర్ నేరాల నియంత్రణ కొరకు పోలీస్ అధికారులు పలు స్కూళ్లు కాలేజీలు ముఖ్యమైన ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి నియంత్రణకు ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలని తెలియజేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరసు సందర్శిస్తూ సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో





పరిష్కరించాలని ఆదేశించారు. నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పి కే. ప్రమోద్ పాల్గొన్నారు.

# నిజాలను వెల్లడించేందుకు వెళ్తున్న వైసీపీ నేతల అరెస్ట్.

## ప్రభుత్వ తీరు సిగ్గు సిగ్గు అని పేర్కొన్న వైసీపీ నేతలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత మాజీ ముఖ్యమంత్రి అధికారంలో ఉన్న కాలంలో నిర్మించి ప్రారభించిన 5 మెడికల్ కళాశాలలు లేవని కేవలం బూటకమని అసత్యపు ఆరోపణలు చేసిన సంగతి విధితమే. ఇప్పటికే ఆయా కళాశాలల వద్ద వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, వైసీపీ నేతలు వెళ్లి నిజాలను ప్రజలకు బహిర్గతం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఛలో మెడికల్ కళాశాల అనే కార్యక్రమానికి ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల మెడికల్ కళాశాల విజాలను వెల్లడిచేసేందుకు వెళ్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోక్ పర్సన్ అనీల్ అమృతరాజ్, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి,



యువజన విభాగం అధ్యక్షుడు శ్రీను, యూత్ జనరల్ సెక్రటరీ మధుసూధన్ గౌడ్, పాణ్యం మండల యూత్ లీడర్ సద్దల సుజిత్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు హుసేనమ్మ, కొండ జూటూరు సర్పంచ్, వైసీపీ నాయకులు రహంతుల్లా, పార్థుడు, శంకరనాయుడు, పుల్లయ్య యాదవ్, ప్రేమ్ కుమార్



ఇతర నాయకులను పోలీసులు మెడికల్ కళాశాల వద్దకు వెళ్లకుండా అడ్డుకొని అరెస్ట్ చేయడం జరిగింది. శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీ సా, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, విద్యార్థినేత సాయిరాం రెడ్డిలను హౌస్ అరెస్ట్ చేశారు.ఛలో మెడికల్ కళాశాల కార్యక్రమాన్ని అడుగడుగునా పోలీసులు అడ్డుకొని అరెస్టు అరెస్టు చేయడాన్ని వైసీపీ సీపీ నేతలు తీవ్రంగా ఖండించారు.

# అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవం

**. ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధి కారి వారి కార్యాలయము నందు , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ వెంకట రమణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవం 19 సెప్టెంబర్ 2025 జరుపబడినది . ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ,డాక్టర్.సుదర్శన్ బాబు, డాక్టర్.ఆశరఫ్ అలీ , డాక్టర్. శ్రీజ , డాక్టర్.ప్రసన్న లక్ష్మీ , డాక్టర్ భరత్ కుమార్, మరియు జిల్లా అంటువ్యాధుల నివారణ అధికారి మోడి రమేష్ మరియు జిల్లా మాస్ మీడియా అధికారి రవీంద్ర నాయక్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ప్రతి ఏటా అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవం సెప్టెంబర్ 19 వ తేదీన నిర్వహిస్తారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధి కారి మాట్లాడుతూ పాముకాటు విషప్రభావము గురించి ప్రజలలో అవగాహనను పెంచాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం మరియు ప్రతి గ్రామములో ఆరోగ్య కార్యకర్తలు కూడా ఈ




అవగాహన సదస్సులను నిర్వహించాలని కోరారు..

**పాములు రాకుండా ఉండేందుకు జాగ్రత్తలు:**

పారిశుధ్యం: ఇంటి చుట్టూ, తోటలో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోండి.ఇంటి చుట్టూ గడ్డిని కత్తిరించండి మరియు చెత్త, కర్రలు, రాళ్లు వంటివి పేరుకుపోకుండా చూసుకోండి. ఎందుకంటే ఇది ఎలుకల వంటి పాములకు ఆహారంగా మారే జీవులను ఆకర్షిస్తుంది. ఎలుకల నివారణ: పాములు ఎలుకలను ఆహారంగా తింటాయి. కాబట్టి, మీ ఇంట్లో ఎలుకలు రాకుండా చూసుకోవడం పాములను నిరోధించడానికి ఒక మార్గం. ద్వారాలు, కన్నాలు మూసివేయండి. ఇంట్లోకి పాములు చొరబడే రంధ్రాలు లేదా పగుళ్లు ఉంటే, వాటిని వెంటనే మూసివేయాలి. ముఖ్యంగా వర్షాకాలంలో ఎలక్ట్రికల్ వైరింగ్, పైపులు ఉండే చోట్ల ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. పొలములలో రైతు జాగ్రత్త: ప్రతి రైతు పొలాల్లో వెళ్లేటప్పుడు వెంట కర్రను తీసుకొని వెళ్లాలి, మరి ముఖ్యంగా రాత్రి సమయాలలో వెళ్లేటప్పుడు టార్చ్ లైట్ ను తప్పనిసరిగా వెంట తీసుకు వెళ్ళాలి.

నాటు వైద్యము వద్దు: మరి ముఖ్యముగా చెప్పడము ఏమనగా చాలా మంది పాముకాటువేసిన వెంటనే నాటు వైద్యము కోరకు వెళ్తారు. అలా వెళ్ళకుండా వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లేదా సామాజిక ఆరోగ్య కేంద్రం లేదా సర్వజనవైద్యశాలకు వెళ్లాలి. వెంటనే వెళ్ళడము వలన ప్రాణాలను కాపాడవచ్చు. యాంటీ స్నేక్ వీనం ఇంజెక్షన్ : మన జిల్లా లో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రీ నందు యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్ (పాముకాటుకు విరుగుడు సూది మందు) అందుబాటులో ఉంది.

# ఎల్లార్తి హాజరత్ షేక్ష వలి షాషా వలి ఊరసు మహోత్సవంలో పాల్గొన్న ఎన్ ఎండి ఫిరోజ్.






**ఆంధ్ర ప్రగతి ఆలూరు సెప్టెంబర్ 19:**
కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఎల్లార్తి గ్రామంలోని సుప్రసిద్ధ హజరత్ షేక్షవలి షాషా వలి రహా వారి ఊరుసు మహోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ మాజీ మంత్రి కే యి ప్రభాకర్ తో కలిసి దర్గాను సందర్శించి పవిత్ర చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్,టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి కే యి ప్రభాకర్ తో కలిసి దర్గాను సందర్శించి పవిత్ర చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రం కర్ణాటక నుండి వేలాది సంఖ్యలో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొనే ఎల్లార్తి ఊరుసులో ఈరోజు తాము పాల్గొనడం ఎంతో సంతోషాదయాకమైన విషయమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ సూచనల మేరకు ఎల్లార్తి నందు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సకల ఏర్పాట్లు చేశామని రాబోయే రోజుల్లో దర్గాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముస్లింల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందన్నారు.అనంతరం భక్తదుల కోసం ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించి ఎన్ఎండి ఫిరోజ్ చేతులా మీదుగా అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి సబిహా పర్వీన్,దర్గా కమిటీ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, టీడీపీ నాయకులు సుబ్రీ, అక్బర్,కిరణ్, సైలాబ్,బుగ్గరాముడు, అర్షద్, ఖాజా దేవానగర్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మమార్గాన నడిచే వారికి దైవం తోడ్పాటు ఎప్పుడూ ఉంటుంది.

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**




**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు సెప్టెంబర్ 19:**ధర్మమార్గాన నడిచే వారికి దైవం యొక్క తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, దైవము, ధర్మము వేరుకాదని, ధర్మాన్ని ఆచరించడమే దైవాన్ని ఆశ్రయించినట్లుఅని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, సాయిబాబాపేటలోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు లక్ష్మణ స్వామి, శేషస్వామి ఆధ్వర్యంలో మహిళలతో సామూహికంగా లక్ష్మీ అష్టోత్తరం, గోమాతకు పూజలు శాస్త్రోక్తంగా నిర్వహింప చేశారు. ముందుగా మూడురోజుల పాటు జి. బలరామాచార్య చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో శ్రీగణేష్ ధార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బైసాని నారాయణ శ్రేష్ఠి, ఎస్.రామిరెడ్డి, అధ్యక్షులు ఈపూరి ఓంకారమయ్య, కార్యదర్శి మాకా రాజశేఖర్, కోశాధికారి చింతా వెంకట శేషయ్య, కమిటీ సభ్యులు సురేష్ గుప్తా, న్యాయవాది సత్యనారాయణ, సాయిరాం విద్యాసంస్థల అధినేత సుధాకర్ రెడ్డి, స్కాలర్స్ పాఠశాల కరస్పాండెంట్ కాళు ్యరి లక్ష్మి, బండారు శేషయ్య, యం. వెంకటస్వామి, కె. శివకోటయ్య, కె. రామకృష్ణ చారి, ఎస్. రమణ, తితిదే ధర్మ ప్రచారమండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి, పి.రామచంద్రుడు, భజన మండలి అధ్యక్షులు తేజశ్వరి, డోలక్ మాష్టరు శ్రీను, జయరామిరెడ్డి, రమేశ్ రెడ్డి, సువర్ణమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నకిలీ ఉత్తర్వులతో పనిచేస్తున్న టీచర్లు..

## 30 మందిని ముంచిన మోసగాళ్లు..!

### ఉపాధ్యాయ నియామక పత్రాలపై ఎంఈవోలు, సమగ్ర శిక్షా కోఆప్షన్ కి చెందిన ఫర్ సీల్‌తో పాటు ఫోర్జరీ సంతకాలు. -సుమారు రూ.2 కోట్లు కొల్లగొట్టిన వైనం.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా సెప్టెంబర్ 19:**
కర్నూలు జిల్లా విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు ఘరానా మోసానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర సచివాలయంలోని సమగ్ర శిక్షా కార్యాలయంలో తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నట్లు చెప్పి ఓ వ్యక్తి జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు ఎంఈవోలు, ప్రిన్సిపాల్ను బోల్తా కొట్టించినట్లు సమాచారం. పలువురికి ఉద్యోగాలు కల్పించినట్లు నమ్మబలకడంతో పాటు నియామక పత్రాలపై ఎంఈవోలు, సమగ్ర శిక్షా కోఆప్షన్ సభ్యుడికి చెందిన ఫర్ సీల్‌తో పాటు సంతకాలు ఫోర్జరీ చేశాడు. జులై 5వ తేదీ నుంచి ఆగస్టు వరకు ఈ వ్యవహారం నడిపించినా, ఈ విషయాన్ని జిల్లా అధికారులు పట్టించుకోలేదు. దీంతో సదరు వ్యక్తి జిల్లాలో సుమారు 30 మందిని మోసం చేశాడు. ఒక్కో అభ్యర్థి నుంచి రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు చొప్పున సుమారు రూ.2 కోట్ల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ దోపిడీలో ఆ వ్యక్తితో పాటు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అనర్హత వేటుతో ఉద్యోగం కోల్పోయిన ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి, అనంతపురానికి చెందిన ఇద్దరు వ్యక్తుల హస్తం ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు.
నగర పరిధిలోని జొహరాపురం ఇందిరమ్మ కాలనీలో ఉన్న నగరపాలక ప్రాథమిక స్పెషల్ పాఠశాల (కల్లూరు



దర్వాజ)లో 'ప్రైమరీ టీచర్ డిపార్ట్‌మెంట్ అవుట్ సోర్సింగ్ అపాయింట్‌మెంట్' పేరుతో గుంటూరుకు చెందిన ఓ మహిళకు జూన్‌లో అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చారు. ఆ పత్రం తీసుకొని ఆమె పాఠశాలలో విధుల్లో చేరి, మూడు వారాల పాటు పని చేశారు. వేతనం కోసం కర్నూలు ఎంఈవో సంతకం కావాలని ప్రధానోపాధ్యాయుడు ఆ మహిళను కోరారు. ఆ మహిళతో పాటు అసిస్టెంట్ డైరెక్టర్‌నని చెప్పిన వ్యక్తి, మరో ఇద్దరు కర్నూలు ఎంఈవో కార్యాలయానికి వెళ్లారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ కంప్యూటర్ ఆపరేటర్ సాయంతో ఎంఈవో సంతకం చేయించు కున్నారు. మళ్లీ డీఈవో సంతకం అవసరం కావడంతో ఆ మహిళ డీఈవో కార్యాలయానికి వెళ్లారు. అక్కడ విచారించడంతోనే ఈ నకిలీ నియామకాల వ్యవహారం గుట్టు రట్టయింది.

### సూత్రధారి ఎవరు.?

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఇప్పిస్తామని చెప్పిన వ్యక్తి ఎవరన్న విషయం నగరపాలక ప్రాథమిక స్పెషల్ పాఠశాల (కల్లూరు దర్వాజ) ప్రధానోపాధ్యాయుడు మల్లేష్‌కు తెలుసన్న ఆరోపణలు ఉన్నాయి. ఆయన నోరు విప్పితేనే వాస్తవాలు బయటకు వస్తాయని పలువురు చెబుతున్నారు.
అసిస్టెంట్ డైరెక్టర్గా చలామణి అయిన వ్యక్తి, బాధిత మహిళతో పాటు మరో ఇద్దరితో హెచ్ఎం మల్లేష్ ఫొటో దిగడంపై చర్చ సాగుతోంది.
హెచ్ఎం మల్లేష్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఏపీ సచివాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నానంటూ కృష్ణమూర్తి అలియాస్ త్రిమూర్తులు అనే వ్యక్తి సదరు మహిళ పాఠశాలకు వచ్చారు. వారితో పాటు మరో ఇద్దరు, ఆయన వచ్చినట్లు తెలిపారు.
"దీని గురించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని హెచ్ఎం మల్లేష్‌కు చెప్పాం. ఈ విషయం గురించి డీఈవోతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని" ఏడీ అసదుల్లా ఖాన్ పేర్కొన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లా లో ఘనంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు.

**ఆంధ్రగతి కర్నూలు సెప్టెంబర్ 19**
ఉమ్మడి కర్నూలు జిల్లా లో శుక్రవారం రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, కర్నూలు జిల్లా పరిధిలోని ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం, పత్తికొండతో పాటు కర్నూలు నగరంలో బైరెడ్డి



రాజశేఖరరెడ్డి అభిమానులు ఆయన పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ జరుపుకున్నారు. కర్నూలు నగరంలో మేముల శ్రీధర్ శెట్టి బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేల మంది మహిళలకు చీరెలు పంపిణి చేసి, అన్నదానం నిర్వహించారు.అలాగే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా ముస్లిం మైనార్టీ నాయకులు టిడిపి నాయకులు బైరెడ్డి అభిమానులు పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం చిన్నమ్మ సర్కిల్లోని గోకారి మయ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి. బైరెడ్డి కి ఎల్లవేళలా ఆయు ఆరోగ్యాలతో తులతూగాలని అల్లాని ప్రార్థించారు. మైనార్టీ నాయకులు షేక్ బాబ్ జాన్ పి అబ్దుల్లా కె. కృష్ణారెడ్డి సీమ కృష్ణ, కే.మద్దిలేటి, జమీర్ భాష, సుహేల్, కురువ మల్లయ్యలు పాల్గొన్నారు.నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి, పాములపాడు, జూపాడు బంగ్లా, మిడ్తూరు, పగిడ్యాల, నందికొట్కూరు పట్టణం లో ఆలయాలు, మసీదు, చర్చి లలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, సేవా కార్యక్రమాలు , అన్నదానాలు, రక్తదానాలు బైరెడ్డి కోసం చేశారు. నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి వేల మంది మహిళలకు చీరెలు పంపిణి చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు, పాలు పంపిణి, అన్నదానం నిర్వహించారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు యం. వి. రమణారెడ్డి అన్నదానం చేశారు. ఇలా బైరెడ్డి అభిమానులు పోటీ పడి సేవా కార్యక్రమాలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# 22 నుంచి చౌడేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలు.

## రోజుకొక అలంకారంలో అమ్మవారి దర్శనం.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 19:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో శ్రీ కాశీ విశాలాక్ష్మి ప్రతిస్వరూపమై వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీదేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్నాయి. అందుకు సంబంధించిన వివరాలను కార్యనిర్వహణాధికారి,అసిస్టెంట్ కమిషనర్ ఎన్ శ్రీనివాసులురెడ్డి శుక్రవారం వెల్లడించారు.సెప్టెంబరు 22వ తేదీ ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున అమ్మవారిని శైలపుత్రిగా అలంకరిస్తారు. 23న బ్రహ్మచారిణిగా, 24న చంద్రఘంట అలంకారం, 25న కూష్మాండ దేవి అలంకారంలో, 26న స్కందమాత, 27న కాత్యాయని దేవిగా , 28న కాళరాత్రి అలంకారంలో 29న మహాగౌరి అలంకారంలో , 30 దుర్గాష్టమి రోజున మహాదుర్గగా, 1న సిద్ధిధాత్రి దేవిగా, 2న విజయదశమి రోజున శ్రీ చౌడేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. అదే రోజు సాయంకాలం శమిపూజ, సింహవాహన సేవ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఈవో తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేపట్టామని , భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆయన అన్నారు.

# మహిళల ఆరోగ్యం దేశ సౌభాగ్యం

**: డాక్టర్ ఆంజనేయులు**



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల సెప్టెంబర్ 19:**
మహిళలు ఆరోగ్యంగా ఆనందంగా వర్ధిల్లుతుంటే దేశం మరింత శక్తివంతంగా ఎదుగుతుందని సిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి డా. ఆంజనేయులు అన్నారు.శుక్రవారం సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం క్రింద మహిళలకు మరియు కిశోర బాలికలకు ప్రత్యేక వైద్యశిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందికి గర్భవతులు, కిశోర బాలికలు వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. నోటి క్యాన్సరు, బ్రెస్ట్పరీక్ష, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రవి కిషోర్ ఏఎన్ఎం. చెన్నమ్మ, బాలనాగమ్మ, అంగన్వాడీ టీచర్లు కళావతి, సునందిని,ఆశాలు ఆదిలక్ష్మి, కుమారి, హసీనా, మహాలక్ష్మి, అరుణకుమారిపాల్గొన్నారు.

# మాతా-శిశు మరణాలను జీరో స్థాయికి తీసుకురండి.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 19:**
జిల్లాలో మాతా–శిశు మరణాలను గణనీయంగా తగ్గించి జీరో స్థాయికి తీసుకురావాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మొదటి త్రైమాసికంలో జరిగిన మాతా–శిశు మరణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ జిల్లాలో మాతా–శిశు మరణాలకు సంబంధించి....ఏ ఒక్క మరణం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవానికి హామీ ఇవ్వడం, శిశువుల ఆరోగ్య రక్షణ కల్పించడం ఆరోగ్య, శిశు సంక్షేమ శాఖలు అత్యంత ప్రాధాన్యతగా భావించి వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ మాసం వరకు ఒక మాతృ మరణం, మూడు శిశు మరణాలు జరగడం అత్యంత విచారకరమన్నారు. కేసు మానిటరింగ్ ప్రాపర్‌గా లేకపోవడం, కుటుంబ సభ్యులకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించకపోవడం వలననే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో చూడాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తమ విధులను పర్ఫెక్ట్‌గా నిర్వహిస్తూ ద బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వాలన్న తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఒక మాతృ మరణం సంభవించి తల్లి లేని పిల్లను చేశామంటే అది ఎంత బాధాకరమో ఒక్కసారి ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చెంచు గూడెంలలో ఆరోగ్య కార్యకలాపాలలో ప్రగతి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి అంశంలో ఐవిఆర్ఎస్, వాట్సాప్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తోందని... వాటి ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తోందని ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.మాతృ, శిశు మరణాల వారీగా కలెక్టర్ సమీక్షిస్తూ గర్భధారణ ప్రారంభం నుండి డెలివరీ వరకు ప్రతీ దశలో అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్ల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గర్భిణీలకు రెగ్యులర్‌గా ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహార ప్యాకేజీలు తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రక్తహీనత సమస్యను నివారించడమే కాకుండా గర్భిణీల రక్తపోటు, బరువు, ఆరోగ్య స్థితిని నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. పీహెచ్సీలు, సిహెచ్సిలు, జిల్లా ఏరియా ఆసుపత్రుల మధ్య రిఫరల్ సిస్టమ్ సజావుగా పనిచేయాలన్నారు. జిల్లాలో మాతా–శిశు మరణాల నియంత్రణకు అధికారులందరూ పూర్తి స్థాయి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే త్రైమాసికంలోఏ ఒక్క మరణం లేకుండా చూడాలన్నారు.
ఈ సమావేశంలో డిఎంహెచ్వో డా. వెంకటరమణ, స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, డిసిహెచ్ఎస్ ఓ. లలిత, డిఐఓ సుదర్శన్ రావు, సంబంధిత మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 19:**
నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్‌లో ఉన్న పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఉదయం పరిశీలించారు.జిల్లా నూతనంగా ఏర్పడిన నేపథ్యంలో కొంతమంది అధికారులకు ప్రత్యేక కార్యాలయ భవనాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన కలెక్టర్, మౌలిక వసతుల ఏర్పాటు నిమిత్తం సర్దుబాటు అవకాశాలను పరిశీలించారు. పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ భవనంలో మొత్తం 12 గదులు ఉండటంతో, ఇతర శాఖలకు కేటాయించే అంశాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పట్టు పరిశ్రమ అధికారి నగేష్ భవన వివరాలను కలెక్టర్ కు సమగ్రంగా వివరించారు.



# దేశంలో నీటియాజామన్య లోపం

## ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి

న్యూఢిల్లీ, **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి** వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా



లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ

## ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం

ముంబై, **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**
ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదు. దీంతో కార్పోరేట్లు మరింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర




ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్‌ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2-3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు. 2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక

విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాల్సి ఉంది. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**: టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్**

అమరావతి, **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగంతో పాటు టీటీడీలోని అన్ని విభాగాల సమన్వయం కోసం చివరి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించామని తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులకు మంచి సౌకర్యాలు అందించాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. ఈనెల 28న సాయంత్రం 6:30 గంటలకు శ్రీవారి గరుడసేవ ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ధ్వజారోహణం రోజున సీఎం చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని టీటీడీ ఈవో పేర్కొన్నారు. రూ 5.5 కోట్లతో విద్యుత్ దీపాలంకరణలు, ఇంజనీరింగ్ పనులు చేశామని, దాతలు సహకారంతో రూ 3.5 కోట్లతో పుష్పాలంకరణలు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య పనుల కోసం అదనపు సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు, గదులు రద్దు చేశామని.. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈ మేరకు నిర్ణయం



తీసుకున్నట్లు వివరించారు. బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజులకు 1.16 లక్షల రూపాయల ప్రత్యేక దర్శన టిక్కెట్లను భక్తులకు విక్రయించామని తెలిపారు. 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ పెట్టామన్నారు. 36 ఎల్‌ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేశామన్నారు. 20 హెల్ప్ డెక్స్‌లు, ఐదు భాషల్లో భక్తులకు సమాచార వ్యవస్థను కల్పించామని చెప్పారు. గరుడ సేవ రోజున మాడవీధుల్లో రెండు లక్షల మందికి అన్నప్రసాదాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక టీమ్‌గా ఉదయం నుంచి భక్తులకు అన్నప్రసాదాలు, బిస్కెట్లు, పాలు పంపిణీ చేస్తామని అన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం భక్తులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. తిరుమలలో నాలుగు వేల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉందన్నారు. తిరుపతిలో ఐదు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని.. పార్కింగ్ ప్రదేశాలలో ఆర్టీసీ బస్సులు ఉంటాయన్నారు. 28 రాష్ట్రాల నుంచి 290 కళాబృందాలతో బ్రహ్మోత్సవాల్లో కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు జాతీయ స్థాయిలో ఔట్‌లుక్ తీసుకొచ్చే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాల కళాబృందాలకు అవకాశం కల్పించామన్నారు. గ్యాలరీల ద్వారా 2 లక్షల మంది భక్తులు గరుడ వాహన సేవను దర్శించుకుంటారన్నారు. తిరుమల నంబి, వసంత మండపం, మేదరమెట్ట, వరాహస్వామి కార్నర్‌లలో... ప్రతి కార్నర్‌లో గరుడ వాహనాన్ని 45 నిమిషాలు నిలబెడతామన్నారు. గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ప్రాంతాల్లో వేచి ఉన్న భక్తుల్లో సుమారు 40 వేల మందికి మాడవీధి మూలల్లో వాహనదర్శనం కల్పిస్తామన్నారు. ఫేక్ వార్తలు, ప్రచారాలు చేసేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్రహ్మోత్సవాల దృష్ట్యా సోషల్ మీడియా వినియోగం పెంచామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీటీ, విజిలెన్స్, పోలీస్ సంయుక్తంగా స్పెషల్ సోషల్ మీడియా టీమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫేక్ న్యూస్‌లపై సోషల్ మీడియా టీమ్ స్పెషల్ ఫోకస్ పెడుతుందన్నారు. భక్తుల మనోభావాల దెబ్బతీసేలా టీటీడీపై అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా తీసుకుంటామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ హెచ్చరికలు జారీ చేశారు.

# మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ, **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**



పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

.........................................

# మరో వివాదానికి తెరలేపిన సామ్ పిట్రోడా

న్యూఢిల్లీ, **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**



ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా మరో కొత్త వివాదానికి తెరలేపారు. ఇటీవల దాయాది దేశంలో పర్యటించిన ఆయన.. పాకిస్థాన్ పర్యటనలో తనకు సొంత ఇంట్లో ఉన్నట్టే అనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. పాకిస్థాన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సానుకూల వైఖరి కనబరుస్తుందని బీజేపీ విమర్శించింది. తాజాగా ఫారిన్ పాలసీపై మాట్లాడిన సామ్ పిట్రోడా.. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌లతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి భారత్ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల్లో పర్యటించినప్పుడు తన వ్యక్తిగత అనుభవాలను గురించి ఆయన పంచుకున్నారు. 'నేను పాకిస్థాన్‌కు వెళ్లాను. కచ్చితంగా ఈ విషయం మీకు చెప్పాలి. అక్కడ నేను సొంత ఇంట్లో ఉన్నట్టు అనుభూతి చెందాను. నేను బంగ్లాదేశ్‌కు వెళ్లాను. నేపాల్‌కు వెళ్లాను. అక్కడ కూడా ఇంట్లో ఉన్న అనుభూతే కలిగింది' అని వ్యాఖ్యానించారు. భారత ప్రజల జీన్స్, ఆయా దేశాల ప్రజల జీన్స్ ఒకటేనని, ఈ అన్ని దేశాల మధ్య దగ్గరి సంబంధాల కోసం సాంస్కృతిక సారూప్యతలు కూడా ఉన్నాయని సామ్ పిట్రోడా వ్యాఖ్యానించారు. అయితే ఉగ్రవాదం, హింస లాంటి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అంగీకరించారు. అయితే పాకిస్థాన్‌ను పొగుడుతూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఇందులో ఆశ్చర్యమేమీ లేదని కాంగ్రెస్ మొదటి నుంచి పాకిస్థాన్‌పట్ల సానుకూల వైఖరే కనబరుస్తోందని విమర్శించింది.

# చిక్కుల్లో రాహుల్‌గాంధీ


## ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

న్యూఢిల్లీ, **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి**




ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# నెగెటివ్ ఎనర్జీని వదిలించుకోవాలి!



తిరుమల **సెప్టెంబర్, 19,ఆంధ్ర ప్రగతి** :మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు. రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీ లతో కొద్ది కొద్దిగా మరణిస్తు న్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.

# చెమటోడ్చి నెగ్గిన భారత్



అబుధాబి: ఆసియాకప్ గ్రూప్ దశను టీమిండియా అజేయంగా ముగించింది. అయితే శుక్రవారం జరిగిన నామమాత్రపు పోరులో పసికూన ఒమన్.. భారత్‌ను వణికించింది. పాక్‌పై 67, యూఏఈపై 130 పరుగులకే కుప్పకూలిన ఈ జట్టు వరల్డ్ చాంపియన్ భారత్‌పై మాత్రం అటు బౌలింగ్‌లో.. ఇటు బ్యాటింగ్‌లోనూ బెంబేలెత్తించడం విశేషం. కాగా, ఆరంభంలో కాస్త నిదానంగా ఆడడంతో భారీ స్కోరు ఛేదనలో ఆ జట్టు వెనుకబడింది. దీంతో చివరకు భారత్ 21 పరుగుల తేడాతో గట్టెక్కింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. సంజూ శాంసన్ (45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 56), అభిషేక్ (15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), తిలక్ (18 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 29) రాణించారు. ఫైజల్, కలీం, జితేన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఒమన్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 167 పరుగులు చేసి ఓడింది. ఆమిర్ కలీం (46 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 64), హమ్మద్ మీర్జా (33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 51) చెలరేగారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా సంజూ శాంసన్ నిలిచాడు.

ఆకట్టుకున్న కలీం, మీర్జా: భారీ ఛేదనలో ఒమన్ బ్యాటర్లు గట్టిగానే పోరాడారు. దీంతో భారత బౌలర్లు పవర్‌ప్లేలో ఒక్క వికెట్ కూడా తీయలేదు. బంతికో పరుగు చొప్పున సాధించిన జతిందర్ (32)ను తొమ్మిదో ఓవర్‌లో కుల్దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత వికెట్ల పతనం సాగుతుందనుకున్నా.. 43 ఏళ్ల ఓపెనర్ ఆమిర్ కలీంకు హమ్మద్ మీర్జా జత కలవడంతో ఎదురుదాడి ఆరంభమైంది. 13వ ఓవర్ నుంచి లక్ష్యం వైపు వేగంగా సాగారు. అటు కలీం 38 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. కుల్దీప్ ఓవర్‌లో మీర్జా రెండు సిక్సర్లతో జోరు చూపాడు. 18 బంతుల్లో 48 రన్స్ అవసరమవగా.. చేతిలో 9 వికెట్లు ఉండడంతో ఒమన్ సంచలనం చేస్తుందా? అనిపించింది. కానీ 18వ ఓవర్‌లో కలీమ్‌ను హర్షిత్ అవుట్ చేయడంతో రెండో వికెట్‌కు 93 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ వెంటనే 30 బంతుల్లో అర్ధసెంచరీ చేసిన మీర్జా సైతం వెనుదిరగడంతో ఒమన్‌కు ఓటమి ఖరారైంది.

శాంసన్ నిలకడగా..: బ్యాటర్లకు తగిన ప్రాక్టీస్ కోసం టాస్ గెలవగానే భారత్ బ్యాటింగ్‌ను ఎంచుకుంది. దీంతో ఒమన్‌పై సులువుగా 200 స్కోరు సాధిస్తారని అంతా భావించారు. కానీ





అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఆ జట్టు బౌలర్లు ఏకంగా 8 వికెట్లు పడగొట్టారు. స్లో పిచ్ కావడంతో బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడలేకపోయారు. కానీ ఓపెనర్ అభిషేక్ మాత్రం సహజశైలిలో చెలరేగాడు. వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన శాంసన్ నిలకడగా ఆడి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ జోడీ తొలి వికెట్‌కు 66 పరుగులు జోడించింది. అయితే కెప్టెన్ సూర్యకుమార్ మాత్రం సహచరులనందరినీ ముందుగా పంపి తను పదకొండో నెంబర్‌గా డగౌట్‌కే పరిమితమయ్యాడు. ఇక రెండో ఓవర్‌లోనే ఓపెనర్ గిల్ (5)ను పేసర్ ఫైజల్ కళ్లుచెదిరే బంతితో బౌల్డ్ చేసి షాకిచ్చాడు. అభిషేక్ ధాటికి పవర్‌ప్లేలో జట్టు 60/1 స్కోరుతో నిలిచింది. ఏడో ఓవర్‌లో శాంసన్ 6,4తో 12 రన్స్ సాధించగా.. తర్వాతి ఓవర్‌లోనే అభిషేక్, హార్దిక్ (1) వెనుదిరిగారు. అనంతరం ఉన్న కాసేపు అక్షర్ (26) వేగంగా ఆడాలని ప్రయత్నించి శాంసన్‌తో నాలుగో వికెట్‌కు 45 పరుగులు జోడించాడు. దూబే (5) విఫలం కాగా.. తిలక్ వచ్చీ రాగానే భారీ షాట్లకు వెళ్లి 16వ ఓవర్‌లో 6,4తో స్కోరులో కదలిక తెచ్చాడు. అటు శాంసన్ ఓ ఫోర్‌తో 41 బంతుల్లో తన కెరీర్‌లో నెమ్మదైన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. కానీ ఈ ఇద్దరూ వరుస ఓవర్లలో అవుట్ కావడంతో చివరి మూడు ఓవర్లలో జట్టు 21 రన్స్ మాత్రమే సాధించింది.



## వరల్డ్ రికార్డ్ సాధించిన నబీ

ఆఫ్గానిస్థాన్ సీనియర్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ శ్రీలంకతో మ్యాచ్‌లో వరల్డ్ రికార్డ్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ ఓడిపోయినప్పటికీ, నబీ తన తుఫాన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. బౌండరీలతో ప్రత్యర్థి శ్రీలంక బౌలింగ్‌ను ఊచకోత కోశాడు. నబీ ఈ మ్యాచ్‌లో 22 బంతుల్లోనే 60 పరుగులు చేసి ఔరా అనిపించాడు. దీంతో తన పేరును పలు రికార్డుల్లో నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ బ్యాటింగ్‌లో నబీ ఇన్నింగ్సే హైలైట్. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నబీ 272.73 స్ట్రైక్ రేట్‌తో విశ్వరూపం ప్రదర్శించాడు. అతడు తమ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ దునిత్ వెలలాగే బౌలింగ్‌లో వరుసగా ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి అందరి దృష్టిని ఆశ్చర్యానికి గురి చేశాడు. తొలి మూడు బంతులను స్టాండ్స్‌లోకి పంపాడు. నాలుగో బంతి నో బాక్ కాగా, తర్వాత రెండు బంతుల్లోనూ రెండు సిక్స్‌లతో అలరించాడు. ఆఖరి బంతికి రనౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో 20వ ఓవర్లో అఫ్గాన్‌కు ఏకంగా 32 పరుగులు వచ్చాయి. ఈ మ్యాచ్‌లో నబీ ఆఖరి ఓవర్లో హాఫ్ సెంచరీ మార్క్‌కు చేరుకున్నాడు. అతడు 20 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లు బాదాడు. ఈ ఇన్నింగ్స్‌తో ఆసియా కప్ చరిత్రలోనే (%%20 ఫార్మాట్) అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన అతిపెద్ద వయస్కుడిగా అరుదైన ఘనత సాధించాడు. ప్రస్తుతం నబీ వయస్సు 40 సంవత్సరాల 260 రోజులు. కాగా, 40ఏళ్లు దాటినా నబీ ఇంకా ఇంటర్నేషన్ టీ20ల్లో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 40ఏళ్ల తర్వాత హాఫ్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గాను నబీ రికార్డు సాధించాడు. ఈ లిస్ట్‌లో టాప్ ప్లేస్‌లో విండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ ఉన్నాడు. అతడు 2021లో గ్రోస్ ఐలెట్ వేదికగా ఆస్ట్రేలియాపై 67 పరుగులు బాదాడు. ఆ రోజుకు గేల్ వయసు 41 సంవత్సరాల 294 రోజులు. అలాగే అఫ్గానిస్థాన్ తరపున అత్యంత వేగవంతమైన టీ20 అంతర్జాతీయ అర్ధ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగానూ మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఓవర్జాయ్‌తో సమంగా నిలిచాడు. ఈ ఇద్దరూ 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నారు.

## తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య

టీమ్ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్‌లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్‌తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. డివోర్స్ తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య, నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్‌తో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడా అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్‌కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్‌షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్‌తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్‌ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్- జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్‌లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్‌లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్‌లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్‌లోనూ ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్‌కతాతో మ్యాచ్‌లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్‌లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే ప్రారంభ మయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది. దీంతో అభిమానుల్లో కొత్త సందేహం మొదలైంది. నటాషా, జాస్మిన్ సంబంధాల మధ్యే ఆయన కొత్త లవ్ స్టోరీ ప్రారంభమైందా అని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే ఈ పుకార్లపై హార్దిక్ ఇప్పటిదాకా ఎటువంటి రియాక్షన్ ఇవ్వలేదు. జాస్మిన్ కూడా ప్రత్యక్షంగా ఏం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో వచ్చే సంకేతాలు మాత్రం అభిమానుల్లో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. ఇలా క్రికెట్‌తోపాటు హార్దిక్ వ్యక్తిగత జీవితం కాంట్రవర్సీకి గురవుతు న్నాడు. ఇది అతడి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేలా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.




## ఆసియా స్కేటింగ్‌లో ఆర్ణవ్‌కు కాంస్యం

ఆసియా ఓపెన్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్‌షిపలో హైదరాబాద్ క్రీడాకారుడు పి.ఆర్ణవ్ రెడ్డి కాంస్యం నెగ్గాడు. డెహ్రాడూన్‌లోని హిమాద్రి ఐస్ రింక్‌లో జరిగిన ఈ పోటీల్లోని 333 మీటర్ల రేసులో ఆర్ణవ్ తృతీయ స్థానంలో నిలిచాడు. కోచ్‌లు ఖదీర్, సయ్యద్ ఎహ్‌సాన్ అహ్మద్ వద్ద ఆర్ణవ్ శిక్షణ తీసుకున్నాడు.



## బోల్ట్ సరసన లైల్స్

### నాలుగోసారి 200 మీ. టైటిల్ కైవసం



టోక్యో: అమెరికా స్టార్ నోవా లైల్స్ జమైకా దిగ్గజ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ రికార్డును సమం చేశాడు. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సులో లైల్స్ వరుసగా నాలుగోసారి 200 మీటర్ల స్ప్రింట్ టైటిల్ కొల్లగొట్టాడు. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో తలపడిన ఎనిమిదిమంది రన్నర్లు బరిలో దిగడంతో శుక్రవారంనాటి ప్రపంచ అథ్లెటిక్స్ 200 మీ. ఫైనల్ హోరాహోరీగా సాగింది. కానీ అందర్నీ వెనక్కునెట్టిన నోవా 19.52 సె. టైమింగ్‌తో స్వర్ణం గెలిచాడు. దాంతో గతంలో ఈ ఫీట్ సాధించిన జమైకా గ్రేట్ బోల్ట్ సరసన లైల్స్ చేరాడు. అమెరికాకే చెందిన కెన్నీ బెడ్నరెక్ (19.58 సె.), రజతం, జమైకా రన్నర్ కెన్నీ లెవెల్ (19.64సె.) కాంస్యం చేజిక్కించుకున్నారు. ఒలింపిక్ చాంపియన్ లెస్లీ టెబెగో నాలుగో స్థానంలో నిలిచాడు.

## యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

### విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌లతోటే తాను క్రికెటర్ కావాలనుకున్నానని, టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. పసికూన యూఏఈతో పాటు దాయాదీ పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు. యూఏఈతో మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్, ఫోర్‌గా మలిచిన్ అభిషేక్ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31 పరుగులతో చిన్నపాటి తుఫాన్ సృష్టించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో షాహీన్ షా అఫ్రిదిని చితక్కొట్టాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను 4, 6గా తరలించాడు. అతని మరుసటి ఓవర్‌లో మరో సిక్స్, బౌండరీ బాదాడు. 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30 పరుగులు చేసి వెనుదిరిగాడు. దాంతో షాహీన్ షా అఫ్రిది ఊపిరి పీల్చుకున్నాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అభిమానులతో పాటు ప్రత్యర్థి ఆటగాళ్లను ఆకట్టుకుంది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా కెరీర్ ప్రారంభించిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ మార్గదర్శకంలో విధ్వంసకర బ్యాటర్‌గా మారాడు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ దగ్గరుండి బ్యాటింగ్ మెళకువలు నేర్పించాడు. అతని గైడెన్స్ అభిషేక్ శర్మకు కలిసొచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన అభిషేక్.. ఆ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన మెంటార్ యువరాజ్ సింగ్ తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పాడు.'యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్. యువీ పా.. ఒకే ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టడం, భారత్ గెలిచిన ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ క్షణమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. యువీ పాను స్ఫూర్తిగా తీసుకొనే తాను క్రికెటర్‌గా ఎదిగాను.'అని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ తెలిపాడు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్ 2007లో ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్ 6 బంతుల్లో 6 సిక్స్‌లు బాదిన సంగతి తెలిసిందే. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2011 వన్డే ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా 2011 వరల్డ్ కప్‌లో క్యాన్సర్‌తో పోరాడుతూనే దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో అతను మైదానంలో రక్తపు వాంతులు చేసుకున్నాడు. అయినా వెనకడుగు వేయకుండా టోర్నీలో కొనసాగి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అనంతరం క్యాన్సర్‌కు



చికిత్స తీసుకోని కోలుకున్న యువరాజ్ సింగ్.. మునపటిలా ఆడలేకపోయాడు. దాంతో భారత జట్టుకు దూరమై 2019లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

